


# మానవత్వం పరిమళించిన వేళ

గోపాలుని రఘుపతిరావు

నెల్లూరు నుంచి కొరియర్‌లో ఓ కవరు వచ్చింది. ప్రూఫాఫ్ డెలివరీ మీద సంతకం చేసి కొరియర్ కుర్రాడి కిచ్చి, కవరు మీద చేతివ్రాత చూశాను.

ఇంకెవరు, శాస్త్రి దస్తూరే! వాళ్ల అబ్బాయి బారసాలకు ఆహ్వానిస్తూ ఇన్విటేషన్‌ను పంపాడు. దాంతో పాటు ఓ లెటరు కూడా రాశాడు. శాస్త్రి తన టాలెంటంతా ఉపయోగించి, ఆహ్వాన పత్రికను కలర్‌లో కంప్యూటర్ పై డీటీపీ చేసి పంపడం చూసి, చాలా ఆనందించాను. ఎందుకంటే, శాస్త్రి కంప్యూటరు నిపుణుడేమీ కాదు. నేర్చుకోవాలన్న తపన వుండి, కృషి చేసి, కంప్యూటర్ ఆపరేషన్స్ హాబీ చేసుకొని రాణిస్తున్న శాస్త్రి అంటే నాకు చాలా ఇష్టం!

శాస్త్రి నా చిన్ననాటి స్నేహితుడు. నేనో ప్రెస్ నడుపుకుంటూ జీవనయాత్ర సాగిస్తున్నాను. శాస్త్రి నెల్లూరులో ఓ జిరాక్స్ సెంటరు నడుపుతున్నాడు. మ్యారేజి సీజను కాబట్టి శుభలేఖలకు సంబంధిం చిన పని ఎక్కువగా వస్తోంది.

నా మరో స్నేహితుడు నవనీతం మునిసిపల్ కౌన్సిలర్‌గా చేస్తున్నాడు. నాకు బిజినెస్ సంపాదించిపెడుతూ సహాయం చేస్తుం టాడు. సాయంకాలం ప్రెస్‌కు వచ్చి కాలక్షేపం చేస్తుంటాడు. నేనెవ్వూరైనా వెళ్లాలంటే ప్రెస్ నవనీతానికి అప్పగించి వెళ్లగలిగే నమ్మకం, ఇంటిమసీ వాడితో ఉంది. ఇంతెందుకు, వాడు మా ఫామిలీ ఫ్రెండ్. శాస్త్రి ఇంట్లో ఫంక్షనుకు తప్పకుండా వెళ్లాలని నిర్ణయించుకున్నాను. లంచ్ బ్రేక్‌లో నా భార్యతో ప్రయాణం ఫిక్స్ చేసుకుని, ప్రెస్ నవనీతానికి అప్పగించి నెల్లూరు వెళ్లాము.

శాస్త్రిని చూచి చాలా రోజులైందేమో... మమ్మల్ని చూసి, వాడు మహదానందపడి నన్ను దాటేసుకున్నాడు. ఫంక్షనుకు వచ్చినం దుకు ఒక పక్క సంతోషిస్తూనే, మరో పక్క నేను ఉత్తరాలు రాయ ట్లేదనీ, ఫోనులు చెయ్యట్లేదనీ అభియోగం మోపాడు.

నా శ్రీమతి, శాస్త్రి భార్య జ్యోతితో కులాసా కబుర్లు చెప్పడంలో బిజీ అయి పోయింది. లంచ్ అయ్యాక కాసేపు పగటి కునుకు తీసి ఈవినింగ్ ట్రెయిన్‌లో విజయవాడ బయలుదేరాము.

ట్రెయిన్లో సులభంగానే జనరల్ బోగీలో మా దంపతులకు సీట్లు దొరికాయి. మధ్యాహ్నజ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ రైల్వే వాళ్లు ప్రవేశపెట్టిన 'డెస్టినేషన్ డిస్‌ప్లే' చూస్తూ కాలక్షేపం చేస్తు న్నాను. రైలు ఆగే తరువాతి స్టేషను, ప్రయాణించవలసివున్న దూరం ఇత్యాదివి స్క్రోల్ అవుతున్నాయి.

ఓ హాకర్ తేగలు (తాటి మొలకలు) అమ్ముతూ మా పక్కగా వెళుతుండగా, మా పక్కసీటులో కూర్చున్న ప్రయాణికుడు, నలభై ఏళ్లుంటాయేమో-తలపై ఓ టోపీ పెట్టుకొని పెద్దరికంతో కనిపిస్తూ మా కంటపడ్డాడు. బేరమాడకుండా హాకర్ చెప్పిన ధరకు ఓ తేగల బొత్తి కొన్నాడు. రెండు మొలకలు తిన్నాడు. అంతలో ఓ కాఫీ వెండర్ రాగా ఓ కప్పు కాఫీ తాగాడు.

నేను స్ట్రెయిట్‌గా చూడకుండా ఓరకంట అతణ్ని గమనిస్తున్నాను. (అలా చూడటం నైతికంగా తప్పని తెలుసు!) తాటి మొలకలు సునాయాసంగా వొలుస్తూ రెండు-మూడు ఆరగించాడు. ఎంత ఆకలితో వున్నాడో అనిపించి అతణ్ని వాత్సల్యంగా చూశాను.( నా వయసు అతని వయసు కన్నా చాలా ఎక్కువ లెండి)! అతను మరో తాటిమొలక నాణ్యత పరిశీలిస్తుండగా, బఠానీలు, ఉప్పు సెనగలు అమ్ముతూ మరో హాకర్ వచ్చాడు. ఓ పొట్లం బఠానీలు కొన్నాడాయన.

"అతని డబ్బు, అతని జీర్ణశక్తి, అతని స్వేచ్ఛ అతనికున్నాయి.

"అధిక్షేపించడానికి నువ్వెవరు?" అని నా మనస్సు తీవ్రంగా ప్రశ్నించింది. స్వీయక్రమశిక్షణ అంటూ ఒకటుంటుంది కదా?! అది నా మనస్సు రెండో పార్శ్వం చేసిన విశ్లేషణ! అయినా దొంగ చాటుగా అతణ్ని గమనిస్తూనే వున్నాను.

ఆ కుర్రాణ్ని ఎవరు, ఎలా ట్రెయిను ఎక్కించారో, ఎలా దింపుతారో ఊహించలేక, నాకు జాలేసింది. "ఏ తల్లి కన్నబిడ్డో! చాలా దయనీయం కదండీ?" నా భార్య కంఠంలో ధ్వనించిన కనికరం. "అవును. నా పర్సులో చిల్లర లేదు. నీ దగ్గరుంటే వెయ్యి!" అంటూ ఆమెకు పురమాయించి, ఆ వికలాంగుడి వంకే చూస్తున్నాను.

ఆయన బఠానీలు ఆరగించాడు. బొత్తిలోంచి మరో తేగ తీసి కొంచెం సేపు దాని నాణ్యత పరిశీలించి, పైపొర వొలిచి లోపలున్న, కుమ్ములో వుడికించిన గెనుసుగడ్డ లాంటి మధురమైన, రుచికరమైన భాగాన్ని నములుతూ, ఆ రుచిలో ఆనందాన్ని ఆస్వాదించసాగాడు.

నోరూరడమో, లేక నేను అలా చేయలేకపోతున్నాననే అసూయో తెలియదు గానీ, అతని పట్ల నాలో ఉదయించిన వాత్సల్యం స్థానే మరో చెప్పలేని ఏదో భావం కలిగింది.

"బాబూ దరమం సెయ్యండి! కుంటోన్ని! కనికరించండి!' ఆర్తిగా ఓ కంఠస్వరం వినిపించింది.


ఎదురుగా ఎవ్వరూ కనిపించకపోవడంతో, స్వరం వినిపించిన దిశగా చూశాను.

పద్నాలుగేళ్ల కుర్రాడు, చక్రాలు బిగించిన పీటపై రెండు కాళ్లు మోకాళ్ల దాకా మాత్రమే వున్నాయి. చేతులలో తోసుకుంటూ వస్తున్నాడు.

ఆ కుర్రాణ్ని ఎవరు, ఎలా ట్రెయిను ఎక్కించారో, ఎలా దింపుతారో ఊహించలేక, నాకు జాలేసింది.

"ఏ తల్లి కన్నబిడ్డో! చాలా దయనీయం కదండీ?" నా భార్య కంఠంలో ధ్వనించిన కనికరం.

"అవును. నా పర్సులో చిల్లర లేదు. నీ దగ్గరుంటే వెయ్యి!" అంటూ ఆమెకు పురమాయించి, ఆ వికలాంగుడి వంకే చూస్తున్నాను.



"బాబూ, తేగలు తింటావా?!" అన్న ఆప్యాయమైన పిలుపు విని అటు చూశాను.

నా పక్క సీటాయన బెగ్గర్ కుర్రాణ్ని అడుగుతున్నాడు.

ఆ కుర్రవాడు సమాధానమేమీ చెప్పకుండా మౌనంగా వున్నాడు.

ఏమనుకున్నాడో ఏమో, తను తినగా మిగిలిన బొత్తి మొత్తం కుర్రాడి కిచ్చాడు. తన బ్యాగ్ లోంచి చక్కెర కేళీలు నాలుగు, ఇంకా కొంత చిల్లర ఇచ్చాడు. ఇంకా ఏమైనా సహాయం కావాలా? అన్నట్లు వాత్సల్యంగా చూశాడా బెగ్గర్ కుర్రాణ్ని.

ఏమీ మాట్లాడకుండా కృతజ్ఞతా భావాన్ని కళ్లలో మెరిపించి, ముందుకు కదిలాడతడు, చక్రాల పీటను చేతులలో తోసుకుంటూ.

ఏమీ జరగనట్లుగా మా పక్క సీటు పెద్దమనిషి, చేతి సంచిలో తినుబండారాలు సర్దుకుంటూ బిజీ ఐపోయాడు.

డెస్టినేషన్ డిస్ప్లే చూసి 'విజయవాడ వచ్చింది, లేవండి!' అంటూ నా శ్రీమతి చెప్పడంతో, ఆయన్ను గమనించ డం ఆపి ట్రెయిన్ దిగేందుకు ఉద్యుక్తుడయ్యాను.

ఆటోలో ఇంటికి వెడుతూ, "ఆ తిండిపోతు హృదయంలో ఎంతటి మానవత్వం పరిమళిస్తోందో చూశావా?!" అన్నప్పుడు నా శ్రీమతి నాతో ఏకీభవించింది.

రైల్లో ప్రయాణం ముందుకు సాగిస్తూ వెళ్తున్న ఆ అపరిచిత వ్యక్తికి, మనస్సులో జోహార్లు అర్పించకుండా వుండలేకపోయాను. ●

## తెలుసుకుందాం...

సాధారణంగా మొక్క, చెట్టు వేళ్లు భూమి లోపలికి పోతాయి. కానీ సొనరేటియా అనే మొక్క వేళ్లు భూమి పైకే వస్తాయి. సాధారణంగా ప్రాకే జంతువుల గుండె మూడు భాగాలుగా ఉంటే, మొసలి, గుండెలో మాత్రం నాలుగు భాగాలుంటాయి. భూమిపై నివసించే అన్ని ప్రాణులూ నీరు తాగుతాయి. కానీ కంగారూ రాట్ చచ్చినా నీరు ముట్టదు. ఆర్కియోటెరిక్స్ అనే పక్షికి నోటిలో దంతాలుండటం ఒక విశేషం. గిలా మాన్‌స్టర్ అనేది విషపుబల్లి. హెమోక్యానిన్ ఉండటం వల్ల బొద్దింక రక్తం తెల్లగా ఉంటుంది. మిగతా ప్రాణుల్లో రక్తం ఎరుపుకి కారణం హెమోగ్లోబిన్.

## జోకు-బొమ్మ

"మీరు రాసిన నమిత జోకును కత్తిరించి, మా రూమ్ గోడకు అంటించా!"

"అంత బావుందా నేన్రాసిన ఆ జోకు?"

"అబ్బే! బావున్నది జోక్కాదూ... దానికి వేసిన నమిత బొమ్మ!"

